# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శనివారం 4 నవంబర్ 2023 పేజీలు : 6







## ప్రతి కార్యకర్తకు అండగా టీడీపీ

- 2024లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- టీడీపీ మ్యానిఫెస్టోపై ప్రజల నుంచి అపూర్వస్పందన
- నెల్లూరునగర నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితాపై పరిశీలన
- టీడీపీ శ్రేణుల క్రియాశీలక సమావేశంలో దిశానిర్దేశం చేసిన మాజీమంత్రి నారాయణ


2



# తలార్ల ముసుగులో... భూ దందాలు





సర్కారు జీతంతో వేలాది రూపాయలు తీసుకుంటూ గ్రామాల్లో జరిగే జనన ,మరణ, గ్రావెల్ ,ఇసుక ,మట్టి అక్రమ రవాణా, జరుగుతుంటే తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాల్సిన తలారులే భూ దందాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు విలువచేసే సర్కారు భూములను ఒక్కొక్కరు పది ఎకరాలు చొప్పున ఆక్రమించి పాసుబుక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. జగనన్న భూ సర్వే భూరక్ష పుణ్యమా గ్రామాల్లో ఖాళీ భూములను గుర్తించి సర్వేయర్లు తలార్లకు చెప్పడంతో వారి పేర్లు పై చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. కాళ్లరిగేలా కార్యాలయాల చూట్టూ తిప్పుకొంటారు. అయితే కొందరు ఓజిలి మండలం లోని వీఆర్ఏల ముసుగులో కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమిచేస్తున్నారు. కంచె చేను మేస్తే అనే చందంగా తయారైంది ఓజిలి మండలం తలారుల పరిస్థితి.గ్రామాన్ని కాపాడాల్సిన వీఆర్ఏలు వాళ్లే ప్రభుత్వ భూములు ఆక్రమించేసి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. కోట్ల రూపాయలు విలువచేసిన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే. ఇక ప్రభుత్వ భూములకు దిక్కేవరని ప్రజలు అంటున్నారు.రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు వీఆర్ఏలకబ్జాకోరల్లో చిక్కుకుంటున్నాయి.

ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

- రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న వైనం
- రీ సర్వేల్లో వసూళ్ల పర్వం..
- తలార్లు చెప్పిందే ఇక్కడ వేదం.
- కాసుల వేటలో కక్కుర్తి
- తలారుల రూటే సపరేటు..
- రెవెన్యూ సిబ్బందినే లెక్కచేయని తలార్లు
- ఓజిలి మండలం వీఆర్ఏల అక్రమాలపై ప్రజాప్రశ్న నిఘా

వివరాలు 2 లో

# వెలగపల్లికి పాశిం సవాల్

- తాడో పేడో తేల్చుకుందాం రా..
- ఎమ్మెల్యే వెలగపల్లికి మాజీ ఎమ్మెల్యే పాశిం సవాల్

6





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

మా అధినేత చంద్రబాబు తిట్టిన వాళ్ళకి మాత్రమే కౌంటర్ ఇచ్చాం అని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. గూడూరు లో ఉన్న వైసీపీ నాయుకుల పై ఒక్క విమర్శ చేయలేదు అని .పెయిడ్ ఆర్టిస్ట్ నాయుకులతో ప్రెస్ మీట్ లు ఎందుకు పెద్దాయనా అని ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేట్ ఆర్టిస్ట్ నాయకులతో ప్రెస్ మీట్ లు ఏ పెట్టినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని మీ అబద్ధపు మాటలకు వినే దానికిఇక్కడ ఖాళీగా ఎవరు కూర్చోలేదని అవినీతి మీప్రభుత్వంలో తప్ప అభివృద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు.

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )

ప్రజాప్రశ్న
శనివారం 4 నవంబర్ 2023

# తలార్ల ముసుగులో భూ దందాలు


ఓజిలిలో కబ్జాకు గురైన స్థలం

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సర్కారు జీతంవేలాది రూపాయలు తీసుకుంటూ గ్రామాల్లో జరిగే జనన ,మరణ, గ్రావెల్ ,ఇసుక ,మట్టి అక్రమ రవాణా, జరుగుతుంటే తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాల్సిన తలారులే భూ దందాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు విలువచేసే సర్కారు భూములను ఒక్కొక్కరు పది ఎకరాలు చొప్పున ఆక్రమించి పాసుబుక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. జగనన్న భూ సర్వే భూరక్ష పుణ్యమాని గ్రామాల్లో ఖాళీ భూములను గుర్తించి సర్వేయర్లు తలార్లకు చెప్పడంతో వారి పేర్లు పై చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. తలారులకు రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని వారి జీవోలో ఉన్నప్పటికీ గతంలో వారి తండ్రులకు గతంలో వారికి భూములు ఇచ్చి ఉన్నారు. తండ్రుల స్థానంలో పదవ తరగతి పాసైన వారిని తలార్లుగా తీసుకుని కొందరు ఐదేళ్ల సర్వీస్ తర్వాత వీఆర్వోలు అయిన సందర్భాలు ఉన్నాయి. అదే తడువుగా కొందరు తలార్లు వారి వారసులను తలార్లుగా చేర్పించేసి ఎంచక్కా దర్జాగా బయట తిరుగుతున్నారు. ప్రభుత్వ కొలువుల్లో ఉంటూనే ప్రభుత్వ భూములకి ఎసరు పెట్టేస్తున్నారు. జగనన్న భూ సర్వేలో రైతుల వద్ద నుంచి కొంతమంది తలార్లు రెవిన్యూ అధికారుల పేర్లు చెప్పి ముడుపులు తీసుకున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. తలార్లు భూ దందాలు చేస్తున్న రెవిన్యూ అధికారులు నిమ్మక నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారిపై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల మాచవరంలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన భూముల్లో ఓజిలి తాసిల్దార్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆ భూములనుస్వాధీనం చేసుకున్నారు. భూహాక్రమణదారులపై తాసిల్దార్ ఉక్కు పాదం మోపడం తెలిసింది. భూ అక్రమణదారులపై ఉక్కు పాదం మోపడంతో తాసిల్దారును మండల ప్రజలు అయితే సర్కారు జీతం తీసుకుంటు ప్రభుత్వ భూములు ఆక్రమించిన తలారులపై చర్యలు తీసుకోవాలంటూ మండల ప్రజలు కోరుతున్నారు. తలార్లు తను ఇష్టానుసారంగా ఓజిలి మండలంలోని గుర్రంకొండ, కురుగొండ, ఇనుగుంట,రావిపాడు, మాచవరం, ముమ్మాయిపాలెం, అత్తివరం, రాచపాలెం, ఆరిమేనుపాడు, ఇంకా పలు గ్రామాల్లో కోట్లాది రూపాయలు విలువ చేసే సర్కారు భూములను భూములపై తలార్లు కన్నేసి వారు ఆక్రమించిందే కాక వారి బంధువులకు, అన్నదమ్ములకు, ఆక్రమించుకోమని తాసిల్దార్ కార్యాలయంలో తాము చూసుకుంటామని మేము చెప్పిందే వేదమని. భూ కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నారు అని ఆరోపణలు గట్టిగానే ఉన్నాయి. తలారుల ఆగడాలు రోజురోజుకు శృతి మించి పోతున్న వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందిని సైతం లెక్కచేయకుండా తమ ఇష్టానుసారంగా తలార్లు వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా ఉద్యోగానికి వస్తు ప్రజలు వివిధ సమస్యలపై ఫోన్లు చేసిన స్పందించకపోవడం గ్రామంలో ఏం జరుగుతుందో దండోరా వేసి తెలపడం లేదని ప్రభుత్వ కార్యాలయానికి వస్తే తెలుస్తుందని రెవెన్యూ అధికారులను మించిపోయిన ఘనులు తలారులని మండల ప్రజలు వాపోతున్నారు. వారి తల్లిదండ్రులు తలార్లుగా ఉన్నప్పటికీ అనారోగ్య కారణాలు సాకు చూపి డాక్టర్ల వద్ద నుంచి నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు తీసుకొచ్చి తాసిల్దారులకు చూపించి తమ కుమారులను తమ కుమార్తెలను తలార్లుగా చేర్పించి వారు బయట దర్జాగా తిరుగుతున్నారు. ఈ విషయమై గ్రామాల్లో ఆరోగ్యంగా ఉన్న మీరు మీ కుమారులను ఎందుకు పంపిస్తున్నారు . మీకు ఎలాగో చదువులేదు కాబట్టి మీ కుమారులు పదవ తరగతి పాసైనందున అవకాశం ఉంది కాబట్టి వీఆర్వోలుగా ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్తగా తలార్లుగా చేర్పించడంపై మండలంలో సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రించాలని మరొకరికి తలార్లుగా అవకాశం రావాలని ఏళ్ల తరబడి వారి కుటుంబంలోనే తలార్లుగా ఉండడం ఆ పద్ధతిని రద్దుచేసి వారు పదవి విరమణ చెందిన తరువాత మరొకరికి అవకాశం కల్పించాలని అధికారులను మండల ప్రజలను కోరుతున్నారు. ఇప్పటికైనా తలార్లు వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు, జిల్లా రెవెన్యూ అధికారులు, తాసిల్దార్లు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జగన్ సేవా సమితితో విస్తృత సేవలు భాగస్వామ్యులుకాండి



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ జగనన్న సేవాసమితి పేరుతో గూడూరు పట్టణంలో,మండలంలో పేద ప్రజలకు విస్తృత సేవలు చేయనున్నట్లు వాటిల్లో తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి భాగస్వామ్యులు కావాలని శుక్రవారం వెంకటగిరి లో జగనన్న సేవాసమితి ఫౌండర్ అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి రామ్ కుమార్ రెడ్డిని కలిసి కోరారు. జగనన్న పేరుతో పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించేందుకు జగనన్న సేవాసమితి ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా గూడూరు పట్టణంలో మండల ప్రాంతాలలో పేద ప్రజలను గుర్తించేందుకు ఒక బృందంగా ఏర్పడి వారికి సేవలు అందించేందుకు అతి త్వరలో జగనన్న సేవా సమితి పేరుతో ముందుకు రానున్నామని మహేందర్ రెడ్డి తెలిపారు ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని కలవడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి జగనన్న పేరుతో చేస్తున్నటువంటి మహత్తర కార్యానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలపడం ఎంతో సంతోషదాయకమన్నారు. త్వరలో ఆంధ్ర రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కూడా కలిసి తన సేవా సమితి గురించి పూర్తిగా వివరించడం జరుగుతుందని ఆయన సహాయ సహకారాలు కూడా పూర్తిస్థాయిలో జగనన్న సేవా సమితికి ఉండాలని కోరడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలోబత్తలపెంచలరావు,ముప్పాళ్ళ పెంచలరాజు,ఇనుకుర్తివెంకయ్య ,ఉలిచిరఘురామరాజు,, మెడనూలురవీంద్రరెడ్డి,,బొజ్జాధనుంజయరెడ్డి,,భీమన,నిఖిల్,నన్నూరురాజశేఖర్,చల్లాతిరుపాలయ్య,మోచర్లమహేష్,నావూరిచరణ్,తలారిఅవినాష్ తదితులున్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం



**రేణిగుంట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భారత్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి రేణిగుంట ఎయిర్పోర్టులో శ్రీకాళహస్తి బిజెపి నాయకులు కోలా ఆనంద్ ఘన స్వాగతం పలికారు. శుక్రవారం తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబసమేతంగా విచ్చేసిన భారత్ మాజీ ఉపరాష్ట్రపతి వర్యులు శముప్పవరపు వెంకయ్య నాయుడు తిరుపతి విమానాశ్రయంలో బిజెపి నాయకులతో కలసి ఆత్మీయస్వాగతం తెలియజేయడం జరిగింది.

# ప్రతి కార్యకర్తకు అండగా... తెలుగుదేశంపార్టీ





**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి.రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ జెండాను భారీ మోజార్టీతో ఎగురవేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులోని గోమతినగర్ నారాయణ క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో వారు క్రియాశీలక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలకు సంబంధించి ఎలా అడుగులు వేయాలనే విషయమై వ్యూహరచన చేసి దిశానిర్దేశం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. టీడీపీ పథకాలను మరింత ప్రజలకు తెలియజేస్తూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా డివిజన్ల నేతలు పక్కాప్రణాళికలతో ముందుకు కదలాలని సూచించారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్లలోని ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి... నూతన ఓటర్లను చేర్చేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించి... రానున్న టీడీపీ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ఫలాలను తెలియజేయాలని చెప్పారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. టీడీపీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎప్పుడు ఏ అవసరమైనా నాయకులు, కార్యకర్తలు తమను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపక అనురాధ, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శనివారం 4 నవంబర్ 2023



## మండల సమావేశంలో సమస్యలపై గళం విప్పిన సభ్యులు



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** శుక్రవారం జరిగిన చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సమస్యలపై గళం విప్పారు. చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ్యులు కొత్త యంపిడిఓ బాలాజీనాయక్ కు స్వాగతం పలికి బదలీ అయిన ఎంపీడీవో రమేష్ బాబుకు వీడ్కోలు పలికారు. మండలంలోని అన్ని శాఖలలో పేరుకుపోయిన సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. విద్యాశాఖలో నాడు నేడు పనులు, అంగన్ వాడీలకు సొంతభవనాలు,విద్యుత్, టౌన్ బస్సులు, బస్టాండ్,పాఠశాలల్లో మరుగుదొడ్లు, గ్రామీణ రోడ్లు,తదితర సమస్యలు పై స్పందిస్తూ అధికారులు ను నిలదీశారు. శ్రీవారి దర్శనానికి కాలినడకన వచ్చే ఇతర రాష్ట్రాల యాత్రికుల కోసం పనపాకం నుండి చంద్రగిరి మధ్యలో బైపాస్ రహదారి పక్కన ఐదు సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అక్కడ ఓ భవనాన్ని నిర్మిస్తే యాత్రికులు సేద తీరుతారని యాత్రికులకు భోజనవసతి సౌకర్యం కల్పించడానికి దాతలు ముందుకు వస్తున్నారని అయిదు సెంట్లు ప్రభుత్వ స్థలం కేటాయించాలని నర్సింగాపురం సింగల్ విండ అధ్యక్షులు మల్లం చంద్రమోహన్ రెడ్డి యంఆర్ఓ శిరీష ను డిమాండ్ చేశారు. చంద్రగిరి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 150 కోట్ల రూపాయాలతో గ్రామాలను అభివృద్ధి చేసినట్లు ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి పేర్కొన్నారు. నూతన మండల పరిషత్ కార్యాలయాన్ని తుడా నిధులతో పండగలోపు ఫౌండేషన్ వేస్తామన్నారు. పంచాయితీలలో తుఢా నిధులతో పనులు చేసేందుకు పనులు గుర్తించామని వాటికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయితీ గ్రామాలలో గతంలో గుర్తించిన పనులు కొన్నింటిని తుడ రద్దు చేసిందని వాటిని సర్పంచులు, ఎంపీటీసీలు చూసుకోని రద్దు అయిన పనులలో ముఖ్యమైనవి గుర్తిస్తే మరోసారి ఆపనులకు నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండల సమస్యలపై వాడీ వేడిగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నారాయణ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని మైపాడుగేట్ వద్ద ఉన్న కేపీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధువరులైన కరియావుల చైతన్య, జయశ్రీలను ఆశీర్వదించారు. రిసెప్షన్ విచ్చేసిన నారాయణతో నూతన వధువరులు పోటోలు తీసుకున్నారు. అక్కడ ఉన్న యువత మాజీ మంత్రి నారాయణతో పోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పిటిసి ముప్పాళ్ళ విజేత, విజయ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# 2024లో టీడీపీ అభివృద్ధికి, వైసీపీ అవినీతికి పోటీ





- ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఓటు ఉందో లేదో చూసుకోండి
- నెల్లూరు 49వ డివిజన్‌లో పర్యటించిన మాజీ మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి
- ప్రతి ఇంటికి వెళ్లి ఓటు వెరిఫికేషన్ చేసిన మాజీ మంత్రి నారాయణ
- మాజీ మంత్రి నారాయణకు ఘనస్వాగతం పలికిన ప్రజలు

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని 49వ డివిజన్‌లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ ఓటరు జాబితాను చేతపట్టి క్షేత్రస్థాయిలో డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారు. డివిజన్‌లో తమ ఇళ్ల వద్దకు వచ్చిన మాజీ మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలకు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. ఈ క్రమంలో నారాయణను శాలువాలు, పూలమాలతో సత్కరించి గుమ్మడికాయలతో దిష్టితీశారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండా మిమ్మల్లే గెలిపించుకుంటామని ప్రజలు భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లిన వారు ఓటర్ జాబితా ప్రకారం పేర్లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. నూతన ఓటరు నమోదు, మరణించిన లేదా వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు సేకరించి ఆయా కుటుంబసభ్యులకు అవగాహన కల్పించారు. 2024లో టీడీపీ అభివృద్ధికి, వైసీపీ అవినీతికి జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాభిష్టమైన మ్యానిఫెస్టోతో ముందుకొస్తున్న తెలుగుదేశంపార్టీకి ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, రేవతి,ఖాదర్ బాషా,బండి ప్రసాద్,.. టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం

- డిసెంబరు 23 నుంచి రూ.300 టికెట్లు అందుబాటులోకి
- మొత్తం 2.25 లక్షల టికెట్లు విడుదల

**తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం టికెట్లను విడుదల చేస్తున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 23వ తేదీ నుంచి వైకుంఠ ద్వార దర్శనం సంబంధించి 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లను ఈనెల 10వ తేదీ నుంచి భక్తులకు అందుబాటులో ఉంచునున్నట్లు ప్రకటించారు. 10 రోజులకు కలిపి రెండు లక్షల 25 వేల టోకెన్లను అందుబాటులో ఉంటాయన్నారు.**



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. డిసెంబరు 23 నుంచి 2024 జనవరి 1వ తేదీ వరకు.. శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన 2.25 లక్షల రూ.300/- దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. నవంబరు 10వ తేదీ ఆన్‌లైన్‌లో ఈ టికెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ ఏడాది డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామన్నారు. తిరుపతిలోని 9 కేంద్రాలలో 100 కౌంటర్లలో.. డిసెంబరు 22వ తేదీ వైకుంఠ ద్వార దర్శనం 10 రోజులకు ట్కెంస్లాట్ సర్వదర్శనం టోకెన్లు 4.25 లక్షలు విడుదల చేస్తామన్నారు. డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు ప్రత్యేక దర్శనాల్కెన చంటిపిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐల దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి 2024 జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనం కోసం రోజుకు 2000 టికెట్లు చొప్పున ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. భక్తులు శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం ఇవ్వడంతోపాటు రూ.300/- దర్శన టిక్కెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ టికెట్లను పొందిన భక్తులకు మహా లఘు దర్శనం(జయ విజయుల వద్ద నుంచి మాత్రమే) ఉంటుందన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరారు. అలాగే తిరుమలకు వెళ్లే అలిపిరి నడక మార్గంలో వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈవో సూచించారుజ. అక్టోబరు 24 నుంచి 27వ తేదీ మధ్యలో శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం నుంచి రిపీటర్ మధ్య ప్రాంతంలో.. రెండు చిరుతలు, ఒక ఎలుగుబంటి తిరుగుతున్నట్టుగా కెమెరా ట్రాప్‌లో నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. కావున నడకదారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగానే వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు 2024వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతిలోని అన్ని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, %సవఝుర్ష్ఘుఝఎం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా 12 పేజీల క్యాలెండర్లు, డైరీలు, టేబుల్ టాప్ క్యాలెండర్లను భక్తులు కొనుగోలు చేయొచ్చన్నారు. తిరుమల, తిరుపతి, ఆన్‌లైన్‌తో పాటుగా.. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబై, ఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు.. నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలు విక్రయాల కోసం అందుబాటులో ఉన్నాయన్నారు.

ప్రజాప్రశ్న
శనివారం 4 నవంబర్ 2023

# శ్రీవారి ఆశీస్సులతో నూతన అధ్యాయం మొదలు..! తిరుమలలో రిషబ్ పంత్



- శ్రీవారిని దర్శించుకున్న రిషబ్ పంత్, అక్షర పటేల్
- గత ఏడాది రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన పంత్
- కోలుకున్న తర్వాత స్వామివారి ఆశీస్సులు పొందిన రిషబ్ పంత్

*తిరుమలలో క్రికెటర్ల సందడే సందడి గత ఏడాది చివర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి.. ఎంతో పట్టుదలతో కోలుకున్న రిషబ్ పంత్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. తోటి క్రికెటర్ అక్షర్ పటేల్‌తో కలిసి శుక్రవారం ఉదయం స్వామి వారిని దర్శించుకున్నాడు. త్వరలోనే తిరిగి మైదానంలోని అడుగుపెట్టనున్న పంత్.. ఇక మీదట అంతా మంచే జరగాలని స్వామి వారిని వేడుకున్నాడు.*

**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భారత క్రికెటర్లు రిషబ్, పంత్ అక్షర్ పటేల్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీరిద్దరూ తిరుమలేశుణ్ని దర్శించుకున్నారు. మెడలో రుద్రాక్షమాలతో.. సంప్రదాయ వస్త్రధారణలో తిరుమల కొండ మీద పంత్ హల్ చల్ చేశారు. పంత్‌తో సెల్ఫీలు దిగేందుకు ఫ్యాన్స్ ఉత్సాహం కనబర్చగా యువ క్రికెటర్ ఎంతో ఓపికగా వారితో కలిసి ఫొటోలు దిగారు. 2022 డిసెంబర్ 30న రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్.. చాలా రోజులపాటు హాస్పిటల్‌లోనే ఉండాల్సి వచ్చింది. తొలుత డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ హాస్పిటల్‌లో పంత్ చికిత్స పొందాడు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బీసీసీఐ అతణ్ని ముంబైలోని కోకిలాబెన్ హాస్పిటల్‌కు తరలించింది. ముంబైలో పంత్ మోకాలికి సర్జరీ జరిగింది. ఈ యాక్సిడెంట్ కారణంగా పంత్ పది నెలలకు పైగా క్రికెట్‌కు దూరం అయ్యాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గావస్కర్ సిరీస్‌తోపాటు, ఐపీఎల్‌కు, డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూరమయ్యాడు. వరల్డ్ కప్ ఆడే జట్టులోనూ పంత్ చోటు దక్కించుకోలేకపోయాడు. యాక్సిడెంట్ సమయంలో కారులో నుంచి దూకిన రిషబ్ పంత్‌కు ప్రాణాపాయం తప్పిందని జనవరి 5న డాక్టర్లు ప్రకటించారు. దీంతో జనవరి ఐదో తేదీని తన రెండో పుట్టిన రోజుగా పంత్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. తద్వారా ఇది తనకు రెండో జన్మగా చెప్పుకొచ్చాడు. ప్రమాదం నుంచి కోలుకొని.. ఫిట్‌నెస్ సాధిస్తోన్న వేళ.. రిషబ్ పంత్ తిరుమలకు వచ్చి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాడు. త్వరలోనే పంత్ భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. మరో క్రికెటర్ అక్షర్ పటేల్ సైతం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. ముందుగా అక్షర్ పటేల్‌ను వరల్డ్ కప్ కోసం ఎంపిక చేశారు. కానీ ఆసియా కప్ ఫైనల్‌కు ముందు అక్షర్ గాయపడ్డాడు. దీంతో అతడి బదులు రవిచంద్రన్ అశ్విన్‌ను జట్టులోకి తీసుకున్నారు. తిరుమలేశుడిని దర్శించుకోవడం ద్వారా మంచి జరుగుతుందనే అభిప్రాయం సాధారణ ప్రజానీకంతోపాటు భారత క్రికెటర్లలోనూ ఉంది. అందుకే వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మ తిరుమలకు వచ్చి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఇటీవలి కాలంలో భారత క్రికెటర్లు ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతున్నారు. దైవ దర్శనాల ద్వారా ఒత్తిడిని అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు.



## అలిపిరి పాదాల మండపాన్ని జీర్ణోద్ధారణ చేస్తున్నాం

**తిరుమల ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** అలిపిరి పాదాల మండపం శిదిలావస్థకు చేరుకుందని మండపాన్ని జీర్ణోద్ధారణ చేస్తున్నామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మండపం జీర్ణోద్ధారణపై టీటీడీ మాజీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. భాను ప్రకాష్ రెడ్డి టీటీడీ పాలక మండలి సభ్యుడిగా ఉన్న సమయంలో ప్రధాన ఆలయంలో అనేక మార్పులు చేశారని.. ఆ సమయంలో అడ్డు చెప్పని భానుప్రకాష్ రెడ్డి ఇప్పుడు మండపం జీర్ణోద్ధారణకు ఎందుకు అడ్డు పడుతున్నారని అడిగారు. భానుప్రకాష్ రెడ్డికి ధైర్యం ఉంటే పార్వేట మండపం వద్దకు వచ్చి నిర్మాణం బాగా లేదని చెప్పగలరా అని టీటీడీ ఈవో ధర్మారెడ్డి ప్రశ్నించారు.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ”





- గూడూరు అభివృద్ధి పాశిం సునీల్ కుమార్ గారితోనే సాధ్యం
- గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున



**చిట్టామురు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో మరియు గూడూరు నియోజకవర్గనికి పాశిం సునీల్ కుమార్ తో భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి,మహా జనసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు యల్లసిరి నాగార్జున అన్నారు. మాజీ ఎమ్మెల్యే సునీల్ అన్న ఆదేశాలతో,మండల అధ్యక్షులు గనపర్తి కిషోర్ నాయుడు,యూనిట్ ఇంఛార్జి కస్తురయ్య సూచనల మేరకు ఈశ్వర వాక స్థానిక కాలనీలో టీడీపీ ‘భవిష్యత్తుకు గ్యారెంటీ –ఇది బాబు గ్యారెంటీ’ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యల్లసిరి నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న 5కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని, భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో వైసీపీ ప్రభుత్వానికి భయం పట్టుకుందని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాలు చేశారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు, చెత్త పన్ను, ఇంటి పన్ను, నిత్యాపసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.టీడీపీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ముత్యాలయ్య, భూపయ్య,రంగయ్య,శ్రీను,మహేంద్ర,సునీల్, కుటుంబ సాధికార సారథి జనార్ధన్ పాల్గొన్నారు.

# సేవే పరమావధిగా వాలంటీర్ విష్ణుప్రియ

- నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో వృద్ధునికి పింఛన్ అందజేత



**సత్యవేడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో సామాజిక భద్రత పింఛన్ సొమ్ము పంపిణీలో పలువురు గ్రామ వాలంటీర్లు తమ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. ప్రతినెల ఒకటవ తేదీ నాడు లబ్ధిదారుల ఇళ్లకు పెళ్లి గ్రామ వాలంటీర్లు పింఛను పంపిణీ చేస్తున్నారు.అయితే కొందరు లబ్ధిదారులు అనారోగ్య కారణాల వల్ల ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్న వారికి సైతం గ్రామ వాలంటీర్లు సుదూర ప్రాంతాలకు వెళ్లి కూడా పించను సొమ్ము అందించి సామాజిక సేవను చాటుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.ఇందులో భాగంగానే మండల పరిధిలోని ఇరుగుళం గ్రామ వాలంటీర్గా పనిచేస్తున్న విష్ణు ప్రియ శుక్రవారం నెల్లూరు నారాయణ హాస్పిటల్కి వెళ్లి అక్కడ డయాలసిస్ చికిత్స పొందుతున్న లబ్ధిదారుడు చక్రయ్యకు పింఛన్ సొమ్మును అందించారు.వృద్యాప పింఛన్ సొమ్ము 2750 రూపాయలను గ్రామ వాలంటీర్ విష్ణు ప్రియ లబ్ధిదారునికి అందజేయడంతో పడకపై చికిత్స పొందుతున్న చక్రయ్య కళ్ళలో ఆనంద భాష్పాలు రాలాయి.మిగిలిన గ్రామ వాలంటీర్లు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# సొమ్ము కేంద్రానిది.. సోకులు జగన్ ప్రభుత్వానిది..!

- ఏపి ప్రభుత్వానిపై పురందేశ్వరి ఘాటు వ్యాఖ్యాలు
- జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు శాశ్వతంగా ఇంటికి పంపాలి
- ప్రశ్నలు మేము లేవనెత్తితే చంద్రబాబుపై కేసులా
- రాష్ట్రంలో నిరంకుశపాలన నడుస్తోంది



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమె శుక్రవారం కాణిపాకం వరసిద్ధి వినాయకుని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ “సొమ్ము కేంద్రానిది సోకులు జగన్ ప్రభుత్వానిది అన్న చందంగా పాలన సాగుతోంది. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. కేంద్రం ప్రభుత్వం చొరవతో చేపట్టిన జాతీయ రహదారులు మినహా రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. చిత్తూరు విజయ సహకార పాలడైరీని 99 ఏళ్లకు అమూల్ సంస్థకు అప్పగించడం దారుణం. చిత్తూరు సహకార చక్కర ఫ్యాక్టరీని తెరపించక పోగా ఆస్తులను అమ్మేందుకు జగన్ ప్రభుత్వం సిద్ధం కావడం బాధాకరం. పండ్ల పరిశ్రమల యాజమాన్యాలకు ప్రభుత్వం సిండికేట్ అయి మామిడి రైతులను దోచుకుంటుంది. ఇలాంటి ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి పంపాల్సిన అవసరం ప్రజలపై ఉంది.” అని పురందేశ్వరి వ్యాఖ్యనించారు.

### మేము ప్రశ్నిస్తే చంద్రబాబుపై కేసు పెడతారా?

రాష్ట్రంలో బీజేపీ లేవనెత్తిన ప్రశ్నలపై చంద్రబాబు నాయుడుపైన కేసులు కడుతున్నారన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తోందని మండిపడ్డారు. తాము లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఇతరుల మీద కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యంపై తాము లేవనెత్తిన ప్రశ్నలు సమాధానం చెప్పే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కలిసి పోటీ అంశంపై అగ్రనాయకులు చూసుకుంటారని తెలిపారు. మిగిలిన పొత్తులు సాధారణంగా ఎన్నికలు రెండు నెలలు ముందు అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ట్రాక్టర్లు పెద్దపెద్ద జేసీబీలతో నదుల్లో ఇసుక మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు తమ పార్టీ నిజమైన సామాజిక న్యాయం చేస్తోందని.. సబకే సాత్, సబకే వికాస్‌తో ముందుకెళ్తున్నామని పురందేశ్వరి పేర్కొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 4 నవంబర్ 2023






# సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది

## మద్యం దోపిడీదారులే కేసులు పెట్టడమా..? మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

*వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో లక్ష లాది కోట్ల మద్యం , ఇసుక, గ్రావెల్ ,మట్టిసొమ్ము దోపిడీ చేసిన వారే టీడీపీ అధినేత చంద్ర బాబుపై కేసు పెట్టడం సిగ్గుచేటు, నీచసంస్కృతి అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు . స్కిలెవలప్మెంట్ కేసులో చంద్రబాబు ఒక్క రూపాయి కూడా అవినీతి చేశాడని నిరూపించలేకపోయారని . సీఎం జగన్ మోహన్ రెడ్డి వేలకోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దోపిడీ మీ అవినీతి అక్రమాలను తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే బయట పెడతామని.చంద్రబాబుకు విమర్శించే అర్హత వైకాపా ప్రభుత్వానికి లేదని. నాలుగేళ్లుగా నాసిరకం మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు.చంద్రబాబుకు బెయిల్ వస్తుందని ముందే తెలిసిందో ఏమో కాని వైసీపీ ప్రభుత్వం అప్పటి కప్పుడే చంద్రబాబు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర మీద ఆరోపణలతో, కక్ష సాధింపు కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.*

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ కి ఓటమి భయం పట్టుకుని సైకోలాగా ప్రవర్తిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం బాబు షూరిటీ – భవిషత్ కి గ్యారెంటీప్రచార కార్యక్రమంలో భాగంగా.గూడూరు పట్టణం 16వ వార్డు పోలేరమ్మ దేవాలయం సెంటర్ లో స్థానిక నాయకులు వాసిలి ప్రవీణ్, కొమ్మూరు సుమన్ , వాసిలి అనిల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాబు షూరిటీకరపత్రాలను,బాండ్ లను అందించి ప్రచారం చేసి, స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను,రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి – సంక్షేమాల గురించి వారికి వివరించారు. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మనుగడ సాధించాలన్నా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది ఉన్నా అంతమందికి తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు ప్రభుత్వం అందిస్తుం దన్నారు. అదే విధంగా రైతులకు ప్రతియేటా రూ.20 వేలు ఆర్థిక సాయం అంది స్తుందని, రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తూ నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.మూడు వేలు నిరుద్యోగభృతి అందిస్తుంద న్నారు. ప్రస్తుతం ప్రభుత్వం విపరీతమైన ధరలను పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఫింఛన్ ను నేరుగా రూ. రెండువేలకు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎన్నికల సమయంలో ఫింఛన్ ను రూ. మూడు వేలు చేస్తుందని చెప్పిన జగన్ నాలుగున్నర సంవత్సరాలు గా ప్రజల్ని మోసం చేస్తున్నాడని అన్నారు.

### రాక్షస పాలనను అంతమొందించండి

రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల నుంచి కొనసాగుతున్న రాక్షస పాలనను అంతమొందించాలని ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి కేవలం స్వలాభం కోసం రాష్ట్ర ప్రజల బతుకులను దుర్భరం చేశాడన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచేయడంతో ప్రజలకు. ఆదాయ వనరులు సరిపోక జీవన ప్రమాణాలు పడిపోయాయని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి పాలకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిద్దామన్నారు. మహిళలు విద్యార్థులు ఉద్యోగస్తులు తో పాటు అన్ని వర్గాల వారు ఈ రాక్షస పాలనలో పీడింపబడి మార్పును కోరుతున్నారని తెలిపారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని దౌర్జన్యాలతో హింసించటం వైసిపి వారికి సరదా అయిపోయిందని విమర్శించారు. పాలన ముసుగులో వైసిపి వికృత శాష్టలతో క్రూరత్వం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ వుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్గి నిప్పులాంటి నికార్సట్కన ప్రజా సేవకుడని, అలాంటి ప్రపంచ మేధావిని దోపిడీపై ప్రశ్నించినందుకు ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులు పైగా జైలులో ఉంచిన సంఘటన చెప్పడానికే బాధాకరంగా ఉందన్నారు. గొడ్డలి పోటుతో బాబాయిని హత్య చేసిన కేసులో నిజాలను వెలికితీయటానికి ఢిల్లీ నుంచి వచ్చిన సిబిఐ అధికారులపైనే కేసులు పెట్టిన చరిత్ర హీనులు వైసీపీ వారిని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్ ని చూసి నవ్వే పరిస్థితికి ముఖ్యమంత్రి జగన్ అండ్ కో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దిగజార్చరని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన తుది దశకు చేరిందని, ప్రజలందరూ చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ నీ గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పడం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. క్రమ శిక్షణ కలిగిన టిడిపి శ్రేణుల ముందు వైసీపీ ఆటలు ఇంకా సాగవని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణం పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,మాజీ కౌన్సిలర్ వాటంబేటీ శివకుమార్,గాయం రమణయ్య,యదనపర్తి జనార్ధన్ రెడ్డి,పిపెళ్ల అమరయ్య నాయుడు,యువత వేముల సునీల్,గుండాల సందీప్,శ్రీకాంత్,వెంకట సాయి,పార్వతయ్య, స్థానిక యువత తదితరులు అధిక సంక్యలో పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న
శనివారం 4 నవంబర్ 2023

# వెలగపల్లికి పాశం సవాల్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణం లో అధికార పార్టీ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు, ప్రతీపక్ష టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మధ్య వార్ ఓ రేంజ్ జరుగుతుంది. నిన్న మొన్నటి వరకు ఎటువంటి విమర్శలు చేసుకొని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ఒక్కరి పై ఒక్కరూ విమర్శలు చేసుకుంటున్నారు.ఎమ్మెల్యే వెలగపల్లి మాత్రం ఓ రేంజ్ లో పాశం పై విరుచుకుపడితే మాజీ ఎమ్మెల్యే పాశం మాత్రం సున్నితంగా పెద్దాయన అంటూ సంభోదిస్తూ ప్రశాంతం గా కౌంటర్ఇచ్చి పలు విమర్శలు చేశారు.శుక్రవారం గూడూరు టిడిపి కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లికి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాశం మాట్లాడుతూ ఇటీవల మా టిడిపి అధినేత చంద్రబాబు జైలు నుండి విడుదల అయ్యారు. ఆ సమయంలో తాము గూడూరు టవర్ క్లాక్ వద్ద సంబరాలు జరుపుకున్నప్పుడు మా అధినేత పై ఎవరైతే చంద్రబాబు జైలు నుండి రాడు అక్కడే చనిపోతారు అనీ విమర్శలు చేసిన వారి పై మాత్రమే మాట్లాడటం జరిగింది. గూడూరు వైసీపీ నాయుకులు పై ఒక్క విమర్శ చేయలేదు. కొంతమంది మీడియా మిత్రులు కల్పితాలు రాస్తే అది విన్న వైసీపీ నేతలు గుమ్మడి కాయ దొంగలు అంటే భుజాలు తమ్ముడుకున్నట్లు పెద్దాయన కొంతమంది పెయిడ్ ఆర్టిస్ట్ నాయుకులుతో కలిసి మాట్లాడటం విడ్డురం గా ఉంది అన్నారు.నేను అభివృద్ధి చేయలేదు అనీ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. ,గూడూరులో ఏ వార్డుకి వెళ్లినా సిమెంట్ రోడ్లు దర్శనమిస్తున్నాయంటే అది టిడిపి హయాంలో జరిగిన అభివృద్దె మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.తాను మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా గూడూరు పట్టణం,నియోజకవర్గ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు.సుమారు 250 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలు నిర్మిస్తే.. ఇప్పటివరకు లబ్ధిదారులకు వాటిని అందించలేదన్నారు. రైతు బజార్లు తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభమయ్యాయని, తాను మున్సిపల్ చైర్మన్ గా గూడూరు పట్టణంలో రైతు బజార్ ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఇలా అన్ని ప్రాంతాల్లో తాను చేసిన అభివృద్ధిని వివరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.పెద్దాయన మీరు ఏమి అభివృద్ధి చేశారు. గూడూరు టవర్ క్లాక్ పడగొట్టేటప్పుడు జి ఎస్ రాయల్ కుటుంబానికి చెప్పారా అనాడు ఎంతోమంది దాతలు టవర్ క్లాక్ అద్భుతంగా కట్టెందుకు ముందుకు వచ్చారు. మీరు కట్టారు ఇప్పుడు ఆ టాపిక్ ఎందుకు అనీ దాటేసారు. పుల్లమ్మ సత్రం కొట్టేసారు మార్కెట్ కట్టి ఒక్క కొట్టు అయినా ఇచ్చారా.. రైతు బజార్ ప్రారంభించారు. పోనీ ఒక్క రైతుకు కొట్టు ఇవ్వలేదు ఇందులో మతలబు ఏమిటో మీకే తెలుసు, మీ వల్ల నాడు నేను కేటాయించిన అంబేద్కర్ భవన్ స్థలాల్లో వ్యాపారం చేసుకుంటున్నారు. మీ వల్ల చేపల, మాంసం వ్యాపరస్థులు ఇబ్బంది పడుతున్నారు.

## రా పెద్దాయన ప్రజా క్షేత్రం లో తేల్చుకుందాం

2019ఎన్నికల్లో 46 వేల మెజారిటీ తో ఓడిపోయాను. మీ వల్ల నేడు గూడూరు నియోజకవర్గం ప్రజలు గుణపాఠం నేర్చుకున్నారు. మీ ప్రవర్తన వల్ల విజిగి పోయి ఉన్నారు రాబోయే ఎన్నికల్లో నాకు 50వేలు మెజారిటీ వస్తుందా.. నిన్ను డిపాజిట్ లేకుండా చేస్తారా అంటూ సవాల్ విసిరారు. మీ చెంచాలు చేపలు, మాంసం మార్కెట్లు వద్ద ఎలా చిల్లర దండకాలు చేస్తున్నారో అందరికి తెలుసు అన్నారు.

## అభివృద్ధికి కేరఫ్ తెలుగుదేశం పార్టీ

అభివృద్ధికి కేరఫ్ అడ్రెస్ తెలుగుదేశం పార్టీ అనీ మాజీ ఎమ్మెల్యే పాశం అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, బ్రిడ్జ్ లు, తుఫాన్ షెల్టర్ లు, రోడ్లు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత మాది అన్నారు. పెద్దాయన మీరు మాట్లాడేప్పుడు ఆలోచన చేసి మాట్లాడండి. అద్దంలో నా మొహం చూసుకున్న మార్పు ఏమి లేదు. పెద్దాయన మీరు అంటే అందగాడు, సోగ్గాడు, నవ మన్మధుడు అంటూ ఎమ్మెల్యే వెలగపల్లి పై పాశం సైటైర్లు వేశారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి,బిల్లు చెంచురామయ్య ,వాటంబేటి శివకుమార్, పల్లె కోటేశ్వరరావు, టిడిపి నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరిగింది ఒక తెలుగుదేశం ప్రభుత్వంలోనని మీరు తెలుసుకోవాలన్నారు. మీ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు తప్ప మంచి ఎక్కడుందనే అన్నారు.జి ఎస్ రాయల్ కుటుంబానికి సమాచారం ఇవ్వకుండా టవర్ క్లాక్ కూల్చి వేశారు.ఎంతోమంది దాతలు ముందుకు వచ్చారు. టవర్ క్లాక్ అద్భుతం గా కట్టెందుకు.మీరు కట్టారు ఆ కధ వద్దు లే పెద్దాయన. నీ ప్రెస్ మీట్ లో నా గెలుపుకు బొమ్మిడి శీనన్న, నరసయ్య మాత్రమే నా కోసం పని చేశారు, మిగిలిన వారు పార్టీ ద్రోహులు.రైతు బజారు కట్టావ్ ఒక్కరికైనా ఒక్క కొట్టు ఇచ్చారా.మా ప్రభుత్వం లోనే రైతు బజారు కు నిధులు మంజూరు చేసింది-సరే మీరు టెండర్లు మార్చి కట్టారు ఇప్పటి వరకు ఒక్కరికైనా కొట్టు ఇచ్చారా.. ఇందులోమతలబు ఏమిటని ప్రశ్నించారు.పుల్లమ్మ సత్రం పడగొట్టి మార్కెట్ కట్టి ఒక్క కొట్టు ఇచ్చారా.గూడూరు లో చేపలు, మాంసం అమ్ముకొనే వారు ఇబ్బందులు చూశావా.నేను కేటాయించిన అంబేద్కర్ భవన్ స్థలం లో వ్యాపారం చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారుగూడూరు లో ప్రతీ వార్డు లో సిమెంట్ రోడ్లు వేశా.ఎన్ టి ఆర్ కాంప్లెక్స్ నేనే నిర్మించా. -ఇందూరు బ్రిడ్జ్, తుఫాన్ షెల్టర్ లు నిర్మించా, మార్కెట్ సిమెంట్ రోడ్డు నిర్మించా.250 కోట్ల రూపాయల నిధులతో గూడూరు లో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలు నిర్మిస్తే.. ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇవ్వలేదు.మీరు మియాం మియాం లు ఏ ఏ షాప్ లు దగ్గర వసూళ్లు చేస్తున్నారో అందరికి తెలుసు.పెద్దాయన అద్దం లో నా మొహం చూసుకున్న మార్పు ఏమి లేదు.నీవు అందగాడివి, నవ మన్మధుడువి.అభివృద్ధికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జి పాశం సునీల్ కుమార్ ఎమ్మెల్యే వెలగపల్లి కి కౌంటర్ ఇచ్చారు.



# బాధితులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాం

▶▶ చిన్నరామాపురంలో వివాదాస్పద స్థలాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి పరిశీలించారు

▶▶ బాధితులకున్యాయంజరిగేంతవరకు అండగా ఉంటామని వెల్లడించారు



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం పరిధిలోని చిన్నరామాపురంలో దళితులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి అన్నారు. శుక్రవారం చిన్నరామాపురంలో పర్యటించిన ఆయన దళితులపై జరిగిన దాడి, భూ వివాదం గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ నేత, నరశింగాపురం సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి ఇతర నాయకులు పురంధర్ రెడ్డి, మోహన్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 100 ఏళ్లుగా దళితుల ఆధీనంలో ఉన్న సర్వే నెంబర్ 18 లోని గ్రామకంఠాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అడ్డుకున్న చిన్న రామాపురం గ్రామ దళితులపై ఆయన దౌర్జన్యం చేసినట్లు తెలిపారు. మల్లం చంద్రమౌళి రెడ్డి సహకారంతో పురంధర్ రెడ్డి, మోహన్ రెడ్డిలు దళితులను భయభ్రాంతులకు గురిచేసి, అసభ్యంగా మాట్లాడి, దాడి చేశారన్నారు. దళితుల ఆధీనంలో ఉన్న స్థలంలోని టెంకాయి మునగ చెట్లను జెసిబి తో ధ్వంసం చేసినట్లు ఆయన వివరించారు. బాధితుల సమాచారంతో సిఐ రాజశేఖర్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సకాలంలో రెవెన్యూ అధికారులు స్పందించి లేదన్న ఆయన శనివారం కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.